TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషణ నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 150 | శనివారం10 అక్టోబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00


2 లో..

### ఢిల్లీ నగరంలో

# హైఅలర్ట్..



కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్ చేస్తూ అక్టోబర్ 10వ తేదీన దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళనకు కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. ఢిల్లీ నగరంలో హైఅలర్ట్ ప్రకటించింది. నగరవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేసింది. అందుకోసం భారీగా పోలీసులు, భద్రతా బలగాలను మోహరించింది. దేశంలోని వివిధ రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్ నుంచి దాదాపు 7 వేల మంది సీఆర్పీఎఫ్ సిబ్బందిని ఇప్పటికే ఢిల్లీకి తరలించారు. ఢిల్లీ వ్యాప్తంగా 20 వేలకు పైగా పోలీసు, పారా మిలటరీ బలగాలతో ముమ్మర తనిఖీలు చేపట్టారు.

- నగరవ్యాప్తంగా భద్రత కట్టుదిట్టం
- భారీగా పోలీసులు, భద్రతా బలగాలు
- ఢిల్లీ వ్యాప్తంగా 20 వేలకు పైగా పోలీసు, పారా మిలటరీ
- ఆందోళనకు అనుమతి లేదని సీజేపీకి ఢిల్లీ పోలీసులు స్పష్టం
- వదంతులు వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు
- పర్యటనలు రద్దు చేసుకుని రంగంలోకి దిగిన అమిత్ షా



### ఛత్తీస్‌గఢ్‌లో పేలిన మందుపాతర..

## నలుగురు జవాన్లకు తీవ్ర గాయాలు

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మందుపాతర పేలుడు కలకలం రేపింది. మందుపాతరను నిర్వీర్యం చేసే క్రమంలో ప్రమాదవశాత్తు పేలుడు సంభవించడంతో బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ (డీఎస్) బృందానికి చెందిన నలుగురు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. బెజ్జి పోలీస్ స్టేషన్ పరిధిలోని బొడ్రాజదర్ కల్వర్టు వద్ద ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది.



### మచ్చార్‌కు శౌర్య పురస్కారం

## అందించనున్న ఇజ్రాయెల్

ఒమనీ కోపైలట్ హమామ్ అల్ హమ్మామీ ఉగ్రదాడి ఘటనలో 174 మంది ప్రయాణికులను కాపాడిన భారతీయ పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చార్‌కు ఇజ్రాయెల్ ప్రభుత్వం ఆ దేశ అత్యున్నత శౌర్య పురస్కారాన్ని ప్రకటించింది. త్వరలో మచ్చార్‌కు తమ దేశ అత్యున్నత అవార్డు అందిస్తామని ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాగ్ హెర్జాగ్ తెలిపారు.

### బీఆర్ఎస్ మౌనం.. బీజేపీతో

## లోపాయికారి ఒప్పందం



బీఆర్ఎస్ నేతలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ూ×= ఆందోళనలో బీఆర్ఎస్ ఎక్కడుందని ప్రశ్నించారు. సీఈసీ తప్పిదం చేస్తుంటే హరీశ్ రావు, కేటీఆర్ ఎందుకు మాట్లాడట్లేదని నిలదీశారు. నిరసన కార్యక్రమం ఎందుకు చేయడం లేదన్నారు. బీజేపీతో బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుందని ఆరోపించారు.



### 'ఢిల్లీని స్తంభింపజేయడం సమంజసమేనా?'..

## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

ఢిల్లీలో రేపు(శనివారం) కాక్రోచ్ జనతా పార్టీ(జజీపా) నిరసన చేపట్టనున్న తరుణంలో అధికారులు ఆంక్షలు విధించడంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. నిరసనకు హాజరయ్యే వారిని నియంత్రించేందుకు నగరాన్నంతా స్తంభింపజేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించింది.

### జిల్లా ఏర్పాటు అంటే

## సరిహద్దులు మార్చడం కాదు: హరీశ్ రావు

'సిద్ధిపేట జిల్లా పదేళ్ల ఉత్సవాలు' సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిసున్న కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత హరీశ్ రావు, ప్రముఖ రచయిత నందిని సిద్ధారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సిద్ధిపేట చరిత్ర, తెలంగాణ చరిత్రను తెలుసుకోవాల్సిన ఆవశ్యకత గురించి తెలిపారు.'ఎంతో మంది విద్యార్థులు ప్రాణ త్యాగాలకు ఫలితమే మన తెలంగాణ రాష్ట్రం. ప్రొఫెసర్ జయశంకర్ వంటి వారు జీవిత కాలం తెలంగాణ కోసం తపించారు.





### ఢిల్లీలో 10 గంటల పాటు రైళ్ల

## రాకపోకలు రద్దు: భారతీయ రైల్వే

దేశ రాజధాని న్యూఢిల్లీలో అక్టోబర్ 10వ తేదీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిరసనల నేపథ్యంలో న్యూఢిల్లీ రైల్వే స్టేషన్, హజ్రత్ నిజాముద్దీన్ స్టేషన్లకు వచ్చి పోయే రైళ్ల సర్వీసులు అన్నింటిని రద్దు చేసింది. ఈ మేరకు భారతీయ రైల్వే శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించింది.

### తెలంగాణలో 95 లక్షల ఓట్ల

## తొలగింపు వార్త అవాస్తవం: ఎన్నికల ప్రధానాధికారి

తెలంగాణలో 95 లక్షల ఓట్లు తొలగింపు వార్త అవాస్తవమని ఎస్ఈసీ తెలిపారు. 95 లక్షల ఓట్లను తొలగించారంటూ వచ్చిన వార్తపై తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి వివరణ ఇచ్చారు. ఓటర్ల జాబితా సవరణపై తప్పుడు ప్రచారం జరుగుతోందని స్పష్టం చేశారు.



## సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి: కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి



సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. ఈరోజు(శుక్రవారం) మీడియాతో మాట్లాడుతూ.. ఈసీకి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న ఇండియా కూటమి ఎంపీలపై కేంద్రం పోలీసుల ద్వారా రాజ్యం ఏలుతోందని విమర్శించారు.

# సమాచార హక్కు చట్టం అమలులో ఉత్తమ పనితీరు.. గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

(హనుమకొండ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 09, 2026)

సమాచార హక్కు చట్టం అమలులో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సమాచార హక్కు వారోత్సవాలు 2026



కార్యక్రమంలో రాష్ట్ర గవ ర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును స్వీకరించారు. జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు జిల్లా యంత్రాంగం చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. ప్రజలకు ప్రభుత్వ పాలనకు సంబంధించిన సమాచారాన్ని అందుబాటులో ఉంచడం, సమాచార హక్కు చట్టం లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయడం వంటి అంశాల్లో కనబరిచిన పనితీరు ఈ గుర్తింపునకు దోహదపడింది.
సమాచార హక్కు చట్టం అమలులో హనుమకొండ జిల్లాకు అవార్డు లభించడం ప్రజాకేంద్రిత పాలనను మరింత బలోపేతం చేసేందుకు ప్రోత్సాహాన్నిస్తుందని కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటిస్తూ సమర్థవంతమైన పరిపాలన అందించేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయిని పలువురు అధికారులు, సిబ్బంది అభినందించారు. ఈ అవార్డు జిల్లాలోని అధికార యంత్రాంగానికి మరింత బాధ్యతతో పనిచేసేందుకు స్ఫూర్తినిస్తుందని వారు పేర్కొన్నారు.

# సెయింట్ థెరిస్సా పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ వేడుకలు



(ఆత్మకూర్ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 09, 2026)

ఆత్మకూర్‌లోని సెయింట్ థెరిస్సా పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని పాఠశాల ప్రాంగణంలో వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.
ఈ సందర్భంగా విద్యార్థినులు బతుకమ్మ పండుగ విశిష్టతను ప్రతిబింబించేలా వేడుకల్లో పాల్గొన్నారు. పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో పండుగ సందడిని నింపారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను ఈ సందర్భంగా చాటిచెప్పారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ నిర్మల్, కరస్పాండెంట్ సిస్టర్ రోస్ మేరీ, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ జీనా, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలను నిరసిస్తూ తిమ్మాపురం సబ్‌స్టేషన్ వద్ద బీజేపీ కిసాన్ మోర్చా ధర్నా..పోలీసుల అడ్డగింత ..పలువురు నాయకుల అరెస్ట్

( నర్సంపేట టౌన్ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 09, 2026)

రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వాపురం నరసయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట



రవికుమార్ విమర్శించారు. రైతులకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అన్నదాతలను ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. విద్యుత్ కోతలను నిరసిస్తూ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఖమ్మం హైవేపై ఉన్న తిమ్మాపురం సబ్‌స్టేషన్ వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు.
కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతిరెడ్డి నేతృత్వంలో, వరంగల్ జిల్లా అధ్యక్షుడు దండు కిషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ఆందోళనలో పలువురు బీజేపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు బస్వాపురం నరసయ్య, జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు, కొండేటి శ్రీధర్ తదితరులు పాల్గొని ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.



# పార్టీ నేతలతో సుందర్‌రాజ్‌యాదవ్ సంప్రదింపులు

సీరియస్‌గా పరిశీలిస్తున్న పార్టీ నేతలు




(వరంగల్ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 09, 2026)

రానున్న ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి. అధికార కాంగ్రెస్‌తోపాటు ప్రధాన పార్టీలు బీఆర్ఎస్, బీజేపీలు ఎలాగైనా గెలవాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ తన అభ్యర్థిని ఖరారు చేయగా, బీఆర్ఎస్, బీజేపీలు మాత్రం తమ అభ్యర్థులను ఇంకా ఖరారు చేయలేదు. అయితే.. అధికారికంగా ప్రకటించకున్నా.. బీఆర్ఎస్ అభ్యర్థిగా ఏనుగుల రాకేష్‌రెడ్డి పేరు ఖరారు అయినట్లేనని పార్టీవర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇప్పటికే ఆయన విస్తృతంగా పర్యటిస్తున్నారు.
ఇక బీజేపీ నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు బలమైన బీసీ నేత, ఆర్గనైజేషన్ ఫర్ బ్యాక్ వర్డ్ క్లాసెస్ చైర్మన్, కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ కీలక నేతలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. బీసీవర్గాల కోసం సుందర్‌రాజ్‌యాదవ్ అనేక ఏళ్లుగా ఉద్యమిస్తున్నారు. బీసీల హక్కుల కోసం పోరాడుతున్నారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ వాదం బలంగా వినిపిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించుకున్నారు. అంతేగాకుండా, విద్యాసంస్థలు నిర్వహిస్తున్న నేపథ్యంలో బలమైన ఓటుబ్యాంకు ఉంటుంది. గతంలోనూ ఆయన టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఈ నేపథ్యంలో సుందర్‌రాజ్‌యాదవ్ పేరును బీజేపీ అధిష్ఠానం కూడా సీరియస్‌గా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే.. వరంగల్ నుంచి ఇద్దరు అభ్యర్థులకు అవకాశం దక్కినట్లు అవుతుంది.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం - పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



(సంగెం - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 09, 2026)

సంగెం మండల కేంద్రంలోని పీఏసీఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) సొసైటీలో నూతనంగా నామినేటెడ్ చైర్‌పర్సన్‌గా నియమితులైన శ్రీమతి జనగాం విజయ రమేష్ మరియు కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకుముందు సంగెం బస్టాండ్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించగా, ఎమ్మెల్యే గారు ఆ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్‌పర్సన్‌తో పాటు కార్యవర్గ సభ్యులకు ఆయన ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.
సహకార సంఘాలు రైతులకు అండగా ఉండాలి:
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు మాట్లాడుతూ... రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగ అభివృద్ధిలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, నూతన కార్యవర్గ సభ్యులు ఎప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. సహకార సంఘాల ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ, సంఘం అభివృద్ధికి అందరూ సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.
ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించాలి:
రైతుల కుటుంబాల్లో ఆనందం నింపడమే లక్ష్యంగా సొసైటీలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. క్లస్టర్ వారీగా ఫార్మర్స్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ (ఫీూ) ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కాలానికి అనుగుణంగా వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులను రైతులు అందిపుచ్చుకోవాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నూతన పద్ధతుల్లో వ్యవసాయం చేయాలని ఆకాంక్షించారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు మరియు ఇతర వ్యవసాయ సేవలను సకాలంలో అందించడంలో పీఏసీఎస్ సొసైటీల బాధ్యత ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో శాసన మండలి షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కమిటీ సమావేశం.. పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

(హైదరాబాద్ / వర్ధన్నపేట - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 09, 2026)
హైదరాబాద్‌లోని అసెంబ్లీ ప్రాంగణం కమిటీ హాల్‌లో శుక్రవారం శాసన మండలి షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కమిటీ చైర్మన్ డాక్టర్ మేడిపల్లి సత్యం అధ్యక్షతన కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు గారు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు: ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రత్యక్ష నియామకాలు మరియు పదోన్నతులలో రిజర్వేషన్ల అమలుపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన సంక్షేమ పథకాల గురించి సమీక్షించారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కోసం ఎస్సీ ఉప ప్రణాళిక కింద కేటాయిస్తున్న నిధుల వినియోగం తదితర కీలక అంశాలపై చర్చించారు.



# తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారదను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించిన విష్ణు రెడ్డి మరియు నాయకులు



(హనుమకొండ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 09, 2026)

హనుమకొండకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారదను విష్ణు రెడ్డి మరియు నలుబోల కార్తీక్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను ఘనంగా స్వాగతించి, మొక్కను అందజేసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, నాయకులు పాల్గొని మహిళా కమిషన్ చైర్ పర్సన్‌కు అభినందనలు తెలిపారు.

# తెలంగాణ భవన్‌లో ప్రెస్ మీట్ నిర్వహించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




(హైదరాబాద్ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 09, 2026)

తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ పలు కీలక అంశాలపై మాట్లాడారు.
తెలంగాణలో తొలగించిన 95 లక్షల ఓట్లను తిరిగి ఓట్ల జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు.
ఓట్లు చేర్చకపోయినా కానీ తొలగించడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు.
సీఈసీని కేవలం పదవి నుంచి తొలగించినంత మాత్రాన ఉపయోగం ఉండదని, ఆయన తప్పిదాలపై కూడా సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని అన్నారు.
ఇంత జరుగుతున్నా బీజేపీ నాయకులు ఒక్కరూ కూడా నోరు మెదపడం లేదని విమర్శించారు.
ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చే విధంగా జ్ఞానేశ్ తీరు ఉందని ఆరోపించారు.
ఆయనను తొలగించి విచారణ చేపట్టకపోతే బీఆర్ఎస్ పార్టీ తరుపున పోరాటాలు జరుగుతాయని హెచ్చరించారు. ఈ ప్రెస్ మీట్‌లో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర రెడ్డి, గంగుల కమలాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ ఆర్ట్స్ కాలేజీలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారదకు ఘన స్వాగతం..



(హనుమకొండ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 09, 2026)

హనుమకొండలోని ఆర్ట్స్ కాలేజీలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఆమె తొలిసారిగా హనుమకొండ జిల్లాకు విచ్చేసిన సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. గౌరవ వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారి సతీమణి నాయిని నీలిమారెడ్డి గారు, అలాగే రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గారి సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో కొడవటి రవి (కాంటెస్ట్ కార్పొరేటర్), జిల్లా నాయకులు ఈర్ల చిన్ని, మంద కుమార్, పాస్టర్ గారు తదితరులు పాల్గొని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# బీజేపీ సీనియర్ నాయకులు తోట కొమ్మురయ్య చిత్రపటానికి నివాళు లర్పించిన డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి

(గీసుగొండ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 09, 2026)

గీసుగొండ మండలం మనుగొండ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు తోట కొమ్మురయ్య గారు ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ ఇంచార్జి, రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి గారు వారి నివాసానికి వెళ్లి, కొమ్మురయ్య గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, శోకసంతప్త కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, వారికి మనోధైర్యాన్ని కల్పించారు.
ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు తోట సునీల్, మండల ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజశేఖర్, కోశాధికారి తిరుపతి రెడ్డి, ముల్క ప్రసాద్, జాన్ విక్రమ్, చొక్కం శ్రీనివాస్, అరకట్ల ప్రవీణ్, కత్తి వెంకన్న, గట్ల బిక్షపతి, బొత్త సదానందం, తోట సురేష్, బొత్త యాదయ్య, ముల్క సత్యనారాయణ, ఓదెలు, మొలుగురి శ్రీనివాస్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



# 36 వేల మందికి శిక్షణ

6,995 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు




2026-275 50 వేల మందికి విద్యార్థులకు శిక్షణ..8 వేల ఉద్యోగాల లక్ష్యం
రాష్ట్రవ్యాప్తంగా 400కుపైగా జాబ్ డ్రైవ్లకు టాస్క్ సిద్ధం
607 కళాశాలలు 2,069 మంది అధ్యాపకులకు ప్రయోజనం
మీ
గుడిపాటి లక్ష్మీ నర్సింహ
కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చిట్యాల





నకిరేకల్ నియోజకవర్గం:–
కేతేపల్లి మండలం భీమవరం గ్రామానికి చెందిన బడుగుల అంజయ్య గారు ఇటీవల కాలు కి శాస్త్రచికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్న

ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





కేతేపల్లి/కొప్పోల్
కేతేపల్లి మండలం కొప్పులు గ్రామంలో ఇటీవల మరణించిన బాశెట్టి సుజాత, గుండు నరేష్ గార్ల కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పరామర్శించారు. వారి నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసి అనంతరం బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు.
ఎమ్మెల్యే గారి వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**నకిరేకల్ నియోజకవర్గం**

కేతేపల్లి మండలం ఇప్పలగూడెం గ్రామంలో ఇటీవల మరణించిన పట్టేటి ఆరోగ్యం, మట్టిపల్లి శ్రీశైలం గార్ల కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పరామర్శించారు.వారి నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి . బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు.ఎమ్మెల్యే గారి వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





నకిరేకల్/ మున్సిపాలిటీ
నకిరేకల్ పట్టణానికి చెందిన బీరెల్లి లింగయ్య, కొడదల వెంకన్న గార్లకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా మంజూరు ఐన చెక్కులను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అన్నారు.







**నకిరేకల్ నియోజకవర్గం**

కేతేపల్లి మండలం గుడివాడ గ్రామంలో ఇటీవల మరణించిన పలువురి వ్యక్తుల కుటుంబ సభ్యులను, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పరామర్శించారు.
గ్రామానికి చెందిన అలకుంట్ల లింగయ్య గారు, గోలి గోపాల్ గారు, గ్యార రాములమ్మ గారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గారు గుడివాడ గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఆర్థిక సహాయం అందజేశారు ఎమ్మెల్యే గారి వెంట స్థానిక నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





**నకిరేకల్**

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా నకిరేకల్ పట్టణంలో ఇటీవల శంకుస్థాపన జరిగిన నకిరేకల్ ఇంటిగ్రేటెడ్ ప్రభుత్వ కార్యాలయ సముదాయ భవన నిర్మాణ పనులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు వేగవంతం చేశారు.
మొదట తన కార్యాలయంలో భవన సముదాయం ప్లాన్ ను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేసిన ఎమ్మెల్యే గారు, అనంతరం నిర్మాణ స్థలాన్ని కూడా పరిశీలించి మరికొన్ని సూచనలు చేశారు. ఈ సముదాయంలో వీ=ూ, ఫీఱూ, ఇరిగేషన్, విద్యుత్ శాఖ, వ్యవసాయం, మరియు తదితర అన్ని శాఖలు ఒకే చోటకు రానున్నాయి. రూ.20 కోట్లతో నిర్మించే ఈ సముదాయం వల్ల ప్రజలకు అన్ని సేవలు ఒకే దగ్గర అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే గారు తెలిపారు.




# : తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ - మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి




**హైదరాబాద్:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను రాష్ట్ర ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆకాంక్షించారు. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగిసే ఈ తొమ్మిది రోజుల పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ప్రకృతితో మమేకమైన మన జీవన విధానానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.పూలను పూజించే అపురూపమైన సంప్రదాయం బతుకమ్మ పండుగ ప్రత్యేకత అని, తెలంగాణ సంస్కృతీ వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పే ఈ పండుగ ప్రతి ఇంటా సంతోషాలు, ప్రతి కుటుంబంలో సిరిసంపదలు నింపాలని ఆకాంక్షించారు. చెరువులు, ప్రకృతి వనరుల పరిరక్షణ ప్రాముఖ్యత...

# పరకాల ఏరియా ఆసుపత్రిలో ప్రారంభమైన నూతన ఆపరేషన్ థియేటర్ సేవలు.. విజయవంతంగా తొలి ప్రసవం



**(పరకాల – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 09, 2026)**

పరకాల ఏరియా ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన 100 పడకల భవనంలో ఏర్పాటు చేసిన ఆపరేషన్ థియేటర్‌లో తొలి శస్త్రచికిత్సా సేవలు ప్రారంభించబడినాయి. ఈ సందర్భంగా అధిక ప్రమాద గర్భధారణకు సంబంధించిన ప్రసవాన్ని వైద్య బృందం విజయవంతంగా నిర్వహించింది. ప్రస్తుతం తల్లి మరియు శిశువు ఆరోగ్యంగా ఉన్నారు.
ఈ వైద్య సేవలు ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వంశీ కృష్ణ పర్యవేక్షణలో నిర్వహించబడినాయి.
పాల్గొన్న వైద్య బృందం: ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ కవిత, డాక్టర్ మౌనిక, అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ నారాయణ రెడ్డి, శిశు వైద్య నిపుణులు డాక్టర్ నవీన్, నర్సింగ్ సూపరింటెండెంట్, ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్లు, ఓటీ అసిస్టెంట్లు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొని తమ సేవలను అందించారు.
నూతన భవనంలో ఆపరేషన్ థియేటర్ సేవలు ప్రారంభమవడం ద్వారా స్థానిక ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం విశేషం.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన భూక్యా వీరన్నను పరామర్శించిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్

(వర్ధన్నపేట / పర్వతగిరి – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 09, 2026)
వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం ఏబీ తండా గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు భూక్యా వీరన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకుని, వారి నివాసానికి వెళ్లి వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు.



అన్వేషనేత్రం

# నల్గొండ మార్కెట్ కమిటీ పీఠంపై: బైరెడ్డి హేమలత

### 18 మందితో నూతన పాలకవర్గం ఏర్పాటు.. ఉత్తర్వులు జారీ

నల్లగొండ, సెప్టెంబర్ 9 ( అన్వేషనేత్రం): నల్గొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన ఛైర్‌పర్సన్‌గా బైరెడ్డి హేమలత వెంకటరెడ్డి నియమితులయ్యారు. ఆమెతో పాటు 18 మందితో కూడిన నూతన పాలకవర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ



చేసినట్లు రాష్ట్ర రహదారులు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల ఛైర్మన్ పదవులను ప్రభుత్వం ఖరారు చేయగా, అందులో భాగంగా నల్గొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఐదో పాలకవర్గం ఛైర్‌పర్సన్ పదవిని ఓసీ మహిళా కేటగిరీకి కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. నూతన పాలకవర్గం ఉత్తర్వులు జారీ చేసిన తేదీ నుంచి రెండేళ్లపాటు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

నూతన పాలకవర్గం ఇదీ..

ఛైర్‌పర్సన్‌గా బైరెడ్డి హేమలత వెంకటరెడ్డి, వైస్ ఛైర్మన్‌గా వడ్డేపల్లి శ్రీరాములు నియమితులయ్యారు. సభ్యులుగా తిరుమల రాము, కత్తుల కృష్ణయ్య, పిన్నపురెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మర్రి నరసింహ, వడ్డె దామోదర్‌రెడ్డి, షేక్ సయ్యద్, గౌని నరేష్, నల్గొండ రాణి లింగస్వామి, పల్లెబోయిన లింగయ్య, దేవిరెడ్డి లక్ష్మారెడ్డి, చిట్టిపోలు నాగయ్య, గుండె రమేష్‌బాబు నియమితులయ్యారు. వీరితోపాటు తిప్పర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్, నల్గొండ బీట్ మార్కెట్ జిల్లా మార్కెటింగ్ అధికారి, నల్గొండ సహాయ వ్యవసాయ సంచాలకుడు, నల్గొండ నగరపాలక సంస్థ మేయర్ పాలకవర్గంలో సభ్యులుగా ఉంటారు.

# పూల పండుగ బతుకమ్మ.. ఎన్‌జీ కళాశాలలో సంబరాల సందడి.. ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్

**నల్లగొండ, అక్టోబరు 9 ( అన్వేషనేత్రం):**

నాగార్జున ప్రభుత్వ కళాశాలలో శుక్రవారం సాంస్కృతిక విభాగం, మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రకృతిని ఆరాధించే తెలంగాణ సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకల్లో విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, పాటలు, కోలాటాలతో కళాశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ చేరిన మహిళలు సంప్రదాయ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి వేడుకలు సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడతాయని తెలిపారు.

తెలుగు శాఖ అధ్యక్షుడు డా. వెల్దండి శ్రీధర్ మాట్లాడుతూ చారిత్రక నేపథ్యం కలిగిన కళాశాలలో ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో నైతిక విలువలు, సామాజిక స్పృహ, సంస్కృతిపై అవగాహన పెరుగుతాయని అన్నారు. పూలను, ప్రకృతిని దైవస్వరూపంగా భావించి ఆరాధించడం తెలంగాణ సంస్కృతిలోని ప్రత్యేకత అని పేర్కొన్నారు.



యువత ఈ సంప్రదాయాలను కొనసాగిస్తూ భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు.

వేడుకల్లో భాగంగా డిగ్రీ, స్నాతకోత్తర విద్యార్థినులతో పాటు మహిళా అధ్యాపకులకు బతుకమ్మ పోటీలు నిర్వహించారు. విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. సంప్రదాయ వస్త్రధారణ పోటీల్లో గెలుపొందిన వారికి కూడా బహుమతులు ప్రదానం చేశారు. మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు మంజుల, సునీత న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

కార్యక్రమంలో ఉపప్రిన్సిపాళ్లు డా. రవికుమార్, ప్రొఫెసర్ అంతటి శ్రీనివాసులు, పరీక్షల నియంత్రణాధికారి డా. మునిస్వామి, విద్యా సమన్వయకర్త నాగరాజు, మహిళా సాధికారత విభాగం అధ్యక్షురాలు శిరీష, అధ్యాపకులు డా. మల్లేశం, కోటయ్య, వెంకట్‌రెడ్డి, సైదులు, అంజయ్య, ప్రభాకర్, లింగస్వామి, మహిళా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నల్లగొండలో ఘనంగా 'ది చెన్నై షాపింగ్ మాల్' ప్రారంభం

## ముఖ్య అతిథిగా హీరోయిన్ రుతిక రవడం.. అన్ని వర్గాల వినియోగదారులకు సరసమైన ధరల్లో వస్త్రాలు

**నల్లగొండ, అక్టోబర్ 9:( అన్వేషనేత్రం )**





నల్లగొండ పట్టణంలో ప్రముఖ వస్త్ర విక్రయ సంస్థ 'ది చెన్నై షాపింగ్ మాల్' నూతన బ్రాంచ్ ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి హీరోయిన్ రుతిక రవడం ముఖ్య అతిథిగా హాజరుకావడంతో కార్యక్రమం సందడిగా మారింది. ఆమె రాకతో అభిమానులు, స్థానికులు ఉత్సాహంగా కనిపించారు.నల్లగొండ పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో హైదరాబాద్ రోడ్డుపై ఈ నూతన షాపింగ్ మాల్‌ను ఏర్పాటు చేశారు. మహిళలు, పురుషులు, చిన్నారులకు అవసరమైన అన్ని రకాల వస్త్రాలను ఒకే చోట అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా మాల్‌ను ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ మాల్‌లో చీరలు, ఉమెన్స్‌వేర్, మెన్స్‌వేర్, కిడ్స్‌వేర్ విభాగాల్లో విభిన్న డిజైన్లు, సంప్రదాయ వస్త్రాలు, ఆధునిక ఫ్యాషన్ కలెక్షన్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. వినియోగదారుల అభిరుచులు, అవసరాలకు అనుగుణంగా నూతన డిజైన్లతో కూడిన వస్త్రాలను అందిస్తున్నట్లు వెల్లడించారు.

### సరసమైన ధరల్లో నాణ్యమైన వస్త్రాలు

ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అన్ని వర్గాల వినియోగదారులకు అందుబాటు ధరల్లో వస్త్రాలను విక్రయించనున్నట్లు యజమానులు పేర్కొన్నారు. పండుగలు, శుభకార్యాలు, ఇతర ప్రత్యేక సందర్భాలకు అవసరమైన వస్త్రాలు సరసమైన ధరల్లో లభిస్తాయని తెలిపారు. ఇప్పటివరకు ఇతర ప్రాంతాల్లోని చెన్నై షాపింగ్ మాల్‌లో షాపింగ్ చేసిన వినియోగదారులకు, ఇప్పుడు నల్లగొండలోనే వివిధ వస్త్ర విభాగాలను సందర్శించి తమకు నచ్చిన దుస్తులను ఎంపిక చేసుకునే అవకాశం కలగనుంది. నూతన బ్రాంచ్ ప్రారంభంతో పట్టణ ప్రజలకు మరిన్ని షాపింగ్ సౌకర్యాలు అందుబాటులోకి వచ్చినట్లయింది.

# నేరాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు

## నాణ్యమైన దర్యాప్తుతో నిందితులకు శిక్షలు పడేలా చూడాలి జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్

**నల్లగొండ, అక్టోబరు 9 ( అన్వేషనేత్రం):**





నేరాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు తీసుకోవడంతోపాటు, నాణ్యమైన దర్యాప్తు ద్వారా నిందితులకు శిక్షలు పడేలా పనిచేయాలని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ పోలీసు అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, న్యాయస్థానాల్లో కేసుల పరిష్కారం, సాక్ష్యాల సేకరణపై సమీక్షించారు.

హత్యలు, దొంగతనాలు, మహిళలు, చిన్నారులపై నేరాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పెండింగ్ కేసులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, ఎలక్ట్రానిక్ సాక్ష్యాలను నిబంధనల ప్రకారం సేకరించి భద్రపరచాలని ఆదేశించారు. న్యాయస్థానాల సమన్లు, వారెంట్ల అమలులో జాప్యం లేకుండా చూడాలని, న్యాయవాదులతో సమన్వయం చేసుకుంటూ కేసుల విచారణను వేగవంతం చేయాలని తెలిపారు.

దొంగతనాలు, గొలుసు దొంగతనాలు, వాహనాల చోరీల నియంత్రణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, నిందితులను త్వరగా గుర్తించి చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవాలని పేర్కొన్నారు. మహిళలు, చిన్నారులపై నేరాల విషయంలో తక్షణమే స్పందించి బాధితులకు రక్షణ కల్పించాలని సూచించారు. డిజిటల్ అరెస్టు, యూపీఐ చెల్లింపులు, నకిలీ పెట్టుబడుల పేరుతో జరిగే సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, బాధితులు వెంటనే 1930కు ఫోన్ చేయాలని తెలిపారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై నిఘా పెంచాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాత్రి గస్తీని బలోపేతం చేస్తూ ప్రజల ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని స్పష్టం చేశారు.సమావేశంలో అదనపు ఎస్పీ రమేష్, డీఎస్పీలు శివరాం రెడ్డి, రవి, శ్రీనివాసరావుతోపాటు సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో అంతర్జాతీయ రహదారుల సదస్సు.. ఏర్పాట్లపై మంత్రి సమీక్ష

## నవంబర్ 19 నుంచి 22 వరకు హైటెక్స్‌లో నిర్వహణ.. 3 వేల మందికి పైగా ప్రతినిధుల హాజరు.. మంత్రి కోమటిరెడ్డి



నల్లగొండ /హైదరాబాద్, సెప్టెంబర్ 9 ( అన్వేషనేత్రం): హైదరాబాద్ వేదికగా నవంబర్ 19 నుంచి 22 వరకు హైటెక్స్‌లో నిర్వహించనున్న భారతీయ రహదారుల కాంగ్రెస్ (ఐఆర్‌సీ) అంతర్జాతీయ సదస్సు ఏర్పాట్లపై రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రహదారుల నిర్మాణం, రహదారి భద్రత రంగాల్లో తెలంగాణను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టే లక్ష్యంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని సదస్సును ప్రారంభించనున్నారు. దేశవిదేశాల నుంచి మూడు వేల మందికి పైగా ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల మంత్రులు, రహదారుల రంగ నిపుణులు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో సదస్సుకు వచ్చే అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రవాణా, వసతి, భద్రత, సమావేశాల నిర్వహణకు సంబంధించి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమీక్షా సమావేశంలో భారతీయ రహదారుల కాంగ్రెస్ కార్యదర్శి జనరల్ రాహుల్ గుప్తా, డైరెక్టర్ సురేందర్ గర్గ్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ ముకుంద్‌రెడ్డి, రహదారులు, భవనాల శాఖ ఇంజినీర్లు పాల్గొన్నారు.



# నెహ్రూ గంజ్‌లో ప్లాస్టిక్ కవర్లపై దాడులు

## నిషేధిత కవర్లు స్వాధీనం.. రూ.5 వేల జరిమానా





నల్లగొండ,అక్టోబరు 9(అన్వేషనేత్రం): నల్గొండ నగరంలోని నెహ్రూ గంజ్‌లో నిషేధిత ప్లాస్టిక్ కవర్ల విక్రయాలపై మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు ఐదు కిలోల ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకుని, సంబంధిత దుకాణానికి రూ.5 వేల జరిమానా విధించారు. అలాగే, రిలయన్స్ దుకాణం ఎదుట నిర్మాణ సామగ్రిని నిల్వ ఉంచి ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగించినందుకు యాజమాన్యానికి రూ.2 వేల జరిమానా విధించారు.

నిషేధిత ప్లాస్టిక్ కవర్లను విక్రయించరాదని, దుకాణాల ఎదుట నిర్మాణ సామగ్రిని ఉంచి ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని అధికారులు వ్యాపారులకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణ, నగర పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని, ప్లాస్టిక్ కవర్లకు బదులుగా గుడ్డ సంచులను వినియోగించాలని కోరారు. ఈ దాడుల్లో పారిశుద్ధ్య పర్యవేక్షకుడు జి. శ్రీనివాస్, వార్డు అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, పారిశుద్ధ్య విభాగం సిబ్బంది పాల్గొన్నారు.



ఖైరతాబాద్ శాసనసభ సభ్యులు మాజీ మంత్రివర్యులు శ్రీ దానం నాగేందర్ అన్నగారు ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం మన ఫిలింనగర్ గ్రేవ్ యార్డ్ లో బోరు ప్రారంభించడం జరిగింది.. ఫిలింనగర్ 18 బస్తీ లో నివసించే ప్రజలు చాలా రోజులుగా గ్రేవ్ యార్డ్ దగ్గర నీళ్ల కోసం ఇబ్బంది పడుతున్నారు ఇది గమనించిన మన ఖైరతాబాద్ మీూా దానం నాగేందర్ అన్నగారు బోరు వేయించినందుకు ఫిలింనగర్ ప్రజలందరి తరపున అన్నగారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను ఈ కార్యక్రమంలో పాల్గొన్న జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు కాటూరి రమేష్ గారు. ఆర్. ఎల్లయ్య గారు. ఆకుల రాజు గారు. దేరంగుల నాగేష్ గారు. పృథ్వి గారు. వెంకట గారు. సాయి గారు. కావలి కృష్ణ గారు. కురుమయ్య గారు. మల్లెపల్లి కృష్ణ గారు. పాల్గొన్నారు.

## ప్రతి స్టాంపు వెనుక ఒక కథ ఉంది




ప్రతి ఉత్తరం వెనుక ఒక ఎదురుచూపు ఉంది

కాలం మారింది సాంకేతికత పెరిగింది సందేశాలు క్షణాల్లో చేరుతున్నాయి అయినా

ఒకప్పుడు తపాలా ద్వారా అందిన ఉత్తరాల్లోని ఆప్యాయత ఆ ఆనందం ఆ మధురానుభూతి ఎప్పటికీ మరువలేనివి

ప్రియమైన వారి ఉత్తరం కోసం ఎదురుచూసిన క్షణాలు తపాలా బంట్రోతు రాక కోసం చూసిన కళ్లు ఉత్తరం చేతికి అందగానే కలిగిన ఆనందం... ఇవన్నీ మన జీవితంలోని చెరగని జ్ఞాపకాలు

కాలం మారినా చెరగని తీపి జ్ఞాపకం తపాలా

అక్టోబర్ 9 -- ప్రపంచ తపాలా దినోత్సవం నేడు

మనుషుల మధ్య దూరాలను తగ్గించి, ఆత్మీయతను పంచిన తపాలా వ్యవస్థకు మనసారా అభివందనం.

ప్రపంచ తపాలా దినోత్సవ శుభాకాంక్షలు



తెలంగాణ హైకోర్టు లో నూతనంగా ఎన్నికైన తెలంగాణ బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ సాముల వెంకట్ రెడ్డి మరియు వైస్ ప్రెసిడెంట్ చలకాని వెంకట్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన ాూ.ఖ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ గారు







నకిరేకల్ నియోజకవర్గం

ఈ రోజు నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం మెయిన్ బ్రాంచ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ అయిన లలితా దేవి గారు బదిలీపై వెళుతుండగా వారు అందించిన సేవలకు కృతజ్ఞతగా వారిని శాలువాతో సన్మానించి , నూతనంగా వచ్చిన బ్యాంక్ మేనేజర్ మధు గారిని శాలువాతో సన్మానించిన

దైద రవీందర్ గారు

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

నామిరెడ్డి కృష్ణారెడ్డి

కోటగిరి రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మాలల రోస్టర్ డిమాండ్ ని పరిష్కారం చేయాలి,మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి: డాక్టర్ పిడమర్తి రవి

మాలల రోస్టర్ సమస్య మాదిగలకు అవరోధం కాకుండా పరిష్కరించి మాదిగలకు తెలంగాణ రాష్ట్రంలో 12 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పిడమర్తి రవి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కాన్సిరాం 20వ వర్ధంతి సందర్భంగా బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి



సురేష్ అధ్యక్షతన బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రంలో కాన్సీరామ్ ఆలోచన విధానం పునర్జీవం చేయగలమా అనే అంశంపై జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించిన డాక్టర్ పిడమర్తి రవి తెలంగాణ రాష్ట్రంలో మాల మాదిగలు కలిస్తేనే మాన్య కాన్సిరాం గారి ఆలోచన విధానం మరియు ఆయన ఆశయ సాధన సాధ్యమవుతుందని అన్నారు.

మరో అతిథి మాస్టర్ జి మాట్లాడుతూ కాన్షిరామ్ గారు ఆలోచన విధానం తెలంగాణ రాష్ట్రంలో పునర్జీవం చేయాలంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అగ్రకులంలోని పేదలు ఏకమై బహుజన రాజ్య స్థాపన ఒక్కటే మార్గమని అన్నారు.

మూఢనమ్మకాల నిర్మూలన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బైరి నరేష్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓట్లను అమ్ముకొని ఓటరే కాన్సిరాం వారసులు అని అన్నారు. రానున్న రోజుల్లో కానిషిరాం సిద్ధాంతాలు ఆశయాల కోసం అన్ని పార్టీలు కలిసి పనిచేస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డ యాదయ్య, నేషనల్ దళిత సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బుదాల బాబురావు, రజక సంఘం జాతీయ అధ్యక్షులు ముప్పురీ బిక్షపతి,ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నంద్రు నరసింహ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్జల మల్లికార్జున్, చాగంటి రాములు, సాంసంగ్ రాజు, గిరిజన మహాశక్తి రాష్ట్ర అధ్యక్షులు చందర్ నాయక్,మాదిగ యూత్ జాక్ రాష్ట్ర అధ్యక్షులు నక్క మహేష్, రింగు రాంబాబు, జోగు గణేష్ దేవరకొండ నరేష్,మీసాల మహేష్ ,పోలేని నరేందర్, పరిగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




తేదీ అనగా 9/10/2026 రోజున బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జేఏసీ కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్ గారు మన జమ్మికుంట లెదర్ పార్క్ ను సందర్శించడానికి వస్తున్నారు చర్మకారుల సమస్యల ను తెలుసుకోవడానికి మరియు అంతిమ పరిష్కారం జరుగుతుంది కావున జమ్మికుం చర్మకారులు హుజురాబాద్ అన్నారం కరీంనగర్ మద్దికుంట ఎల్లెడు శ్రీరాములపల్లి కన్నూరు లక్ష్మక్క పల్లె కోరపల్లి వీణవంక రెడ్డిపల్లి కరీంనగర్ డిస్టిక్ చుట్టుపక్కల ఉన్న చర్మకారులందరూ తప్పకుండా అందరూ హాజరై మన యొక్క సమస్యలను పరిష్కరించుకుందాం అందరూ రాగలరు ఇట్లు తెలంగాణ చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోత స్వామి. జమ్మికుంట మధ్యాహ్నం 2.30 నిమిషాలకు రాగలరు

## మార్కెట్ కమిటీల సమస్యల పరిష్కారానికి మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సానుకూల స్పందన..

### - చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రిని కలిసిన దుబ్బాక నియోజకవర్గ మార్కెట్ కమిటీ చైర్మన్లు..

దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్లు రాష్ట్ర వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని మార్కెట్ కమిటీలు ఎదుర్కొంటున్న సమస్యలను, మార్కెట్ల అభివృద్ధికి అవసరమైన చర్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధి, మార్కెట్ కమిటీల బలోపేతం తదితర అంశాలపై మంత్రితో చర్చించి, సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్లు పలు సమస్యలను మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు గారి దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. మార్కెట్ కమిటీల సమస్యల పరిష్కారానికి సంబంధించిన అంశాలను పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకునే దిశగా మంత్రి సానుకూలంగా స్పందించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.





రైతుల సంక్షేమం, వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధి, మార్కెట్ కమిటీల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ భేటీ జరిగినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ (అమర్) రెడ్డి,దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి, చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగళరావు, దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలపోరం కనకయ్య,మిరుదొడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ సంయుక్త శ్రీధర్ గుప్తా, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కమలాకర్ దుబ్బాక నియోజకవర్గం దీూూ కో ఆర్డినేటర్ సోలిపేట ప్రసాద్ రెడ్డి,జిల్లా కార్యదర్శి ఇప్ప మల్లేశం, బేగంపేట్ సర్పంచ్ చందు,మాజీ మండల అధ్యక్షులు సుధాకర్, మాజీ సర్పంచ్ గడిల జనార్దన్ రెడ్డి, నర్సింగ్ మండలం నాయకులు రాజేష్, మాజీ సర్పంచ్ మధు, మాజీ సర్పంచ్ ప్రతాప్,మున్సిపల్ నాయకులు గోపాల్ రెడ్డి, దండబోయిన శ్రీను, ఆనందం, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు అండగా నిలిచారు





**నకిరేకల్**

నార్కెట్పల్లి మండలం నారేగూడెం గ్రామానికి చెందిన షేక్ సర్దార్ అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ లో చికిత్స పొందుతుండగా . వైద్యానికి రూ.4 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు చెప్పడంతో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేగారిని ఆశ్రయించగా, వెంటనే రూ.4 లక్షల ూూజ మంజూరు చేయించారు.కేతేపల్లి మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు అనారోగ్యంతో నీమ్స్ లో చికిత్స పొందుతుండగా రూ.3 లక్షల ూూజ, ఎమ్మెల్యే గారు మంజూరు చేయించారు.నార్కెట్పల్లి మండలం బాకీ గూడెం గ్రామానికి చెందిన వంగాల లక్ష్మమ్మ గారు కూడా అనారోగ్యంతో నీమ్స్ లో చికిత్స పొందుతుండగా రూ.3 లక్షల ూూజ, ఎమ్మెల్యే గారు మంజూరు చేయించారు.మొత్తంగా ముగ్గురికి రూ.10 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ూూజ ద్వారా మంజూరు చేయించిన ఎమ్మెల్యే గారు, ఈ సందర్బంగా మాట్లాడుతు పేద ప్రజల వైద్యానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడవద్దని భరోసా కల్పించారు.



హైదరాబాద్ వేదికగా నవంబర్ 19-22 వరకు ఎ×ుజుశ లో ప్రతిష్టాత్మక ×=జ గ్లోబల్ సమ్మిట్ను ఘనంగా నిర్వహించబోతున్నాం.

కేంద్ర మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ గారు, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా ప్రారంభమయ్యే ఈ సదస్సుకు దేశవిదేశాల నుంచి 3,000ం ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల =ఉదీ మంత్రులు, నిపుణులు హాజరవుతున్నారు.

రోడ్ల నిర్మాణం, సేఫ్టీ రంగాల్లో తెలంగాణను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టడమే మా లక్ష్యం.

--- గౌరవ శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట



# ఏడేళ్ల తర్వాత విరాట్ కోహ్లీ గోల్డెన్ డక్!

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తీవ్రంగా నిరాశపర్చాడు. ఏడేళ్ల తర్వాత వన్డేల్లో గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా వెస్టిండీస్‌తో న్యూ చండీఘడ్ వేదికగా జరుగుతున్న ఆఖరి మ్యాచ్‌లో టీమిండియా టాస్ గెలిచి బ్యాటింగ్ దిగగా.. శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ 3 బంతుల వ్యవధిలోనే వెనుదిరిగారు. జైడెన్ సీల్స్ వేసిన మూడో ఓవర్ మూడో బంతికి శుభ్‌మన్ గిల్(1) క్యాచ్ ఔటవ్వగా.. క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ(0) క్లీన్ బౌల్డ్ అయ్యాడు. మిడిల్ స్టంప్‌లైన్‌లో వేసిన ఫుల్ లెంగ్త్ డెలివరీని కోహ్లీ ఫ్లిక్ చేయబోయాడు. కానీ బంతిని అంచనా వేయడంలో విఫలమై మిస్ అయ్యాడు. దాంతో బంతి నేరుగా మిడిల్ స్టంప్‌ను లేపేసింది. స్టేడియం మొత్తం ఒక్కసారిగా పిన్-డ్రాప్ సైలెన్స్ అయిపోయింది. ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లు వరుసగా 2 బంతుల్లో ఔటవ్వడంతో అంతా నిర్ఘాంత పోయారు. క్రీజులోకి వచ్చిన రుతురాజ్ గైక్వాడ్‌తో కలిసి రోహిత్ శర్మ జట్టును ముందుకు నడిపిస్తున్నాడు. వన్డే క్రికెట్‌లో విరాట్ కోహ్లీ డకౌటవ్వడం ఇది నాలుగోసారి మాత్రమే. చివరిసారిగా ఏడేళ్ల క్రితం 2019, డిసెంబర్ 18న వైజాగ్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లోనే కీరన్ పోలార్డ్ బౌలింగ్‌లో విరాట్ కోహ్లీ గోల్డెన్ డకౌటయ్యాడు. వన్డేల్లో కోహ్లీని తొలిసారి గోల్డెన్ డక్ చేసిన బౌలర్ వెస్టిండీస్ మాజీ కెప్టెన్, ప్రస్తుత హెడ్ కోచ్ డారెన్ సామీ కావడం గమనార్హం. 2011, జూన్ 11న నార్త్ సౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో సామీ ఈ ఫీట్ సాధించాడు. ఆ తర్వాత 2013, జనవరి 27న ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్ టిమ్ బ్రెస్నన్ కూడా కోహ్లీని తొలి బంతికే ఔట్ చేశాడు. ఓవరాల్‌గా వన్డేల్లో కోహ్లీ డకౌట్ కావడం 19వ సారి. భారత్ తరఫున వన్డేల్లో అత్యధిక సార్లు డకౌట్ అయిన బ్యాటర్ల జాబితాలో కోహ్లీ, సచిన్ టెండూల్కర్ టాప్-2లో ఉన్నారు. సచిన్ 463 వన్డేల్లో 20 సార్లు డకౌట్ కాగా.. కోహ్లీ 317 మ్యాచ్‌ల్లో 19 సార్లు డకౌటయ్యాడు. మాజీ పేసర్ జవగల్ శ్రీనాథ్ కూడా తన వన్డే కెరీర్‌లో 19 సార్లు డకౌట్‌గా వెనుదిరిగాడు. ఈ సిరీస్ తొలి మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ భారీ శతకంతో చెలరేగిన సంగతి తెలిసిందే. శుభ్‌మన్ గిల్ అయితే ఒక సెంచరీ, డబుల్ సెంచరీతో సత్తా చాటాడు. ఈ మ్యాచ్‌కు టీమిండియా మూడు మార్పులతో బరిలోకి దిగింది. నితీష్ కుమార్ రెడ్డి, మహమ్మద్ సిరాజ్ రీఎంట్రీ ఇవ్వగా.. అన్షుల్ కంబోజ్ అరంగేట్రం చేశాడు. ప్రసిధ్ కృష్ణ గాయంతో జట్టుకు దూరమవడంతో అతని స్థానంలో అన్షుల్ కంబోజ్‌కు అవకాశం దక్కింది. అకిబ్ నబీ స్థానంలో సిరాజ్ బరిలోకి దిగాడు. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే బ్యాటింగ్ ఎంచుకున్నట్లు టాస్ సందర్భంగా శుభ్‌మన్ గిల్ తెలిపాడు.





# సన్ రైజర్స్ హైదరాబాద్‌లో కెప్టెన్సీ రగడ!?

ఐపీఎల్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ అత్యంత నిలకడైన జట్టనే పేరుంది. గతంలో తమ బౌలింగ్‌తో 150 పరుగుల టార్గెట్‌ను కూడా చాలా సార్లు డిఫెండ్ చేసుకుంది. అయితే 2020 నుంచి సన్ రైజర్స్ ఆట గాడి తప్పింది. 2023 వరకు పేలవ ప్రదర్శన చేసింది. జట్టుకు పెద్దగా పాపులారిటీ కూడా కనిపించలేదు. అయితే 2024 నుంచి సన్ రైజర్స్ హైదరాబాద్ పేరు మార్మోగింది. దూకుడైన ఆటతో అదరగొట్టింది. ముఖ్యంగా అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, క్లాసెన్, ప్యాట్ కమిన్స్‌లు సన్ రైజర్స్‌కు ఎనలేని క్రేజ్‌ను తీసుకొచ్చారు. గత మూడు సీజన్లలో జట్టుకు విపరీతమైన ఫాలోయింగ్ పెరిగింది. ఇతర రాష్ట్రాల్లో కూడా ఫ్యాన్స్ ఏర్పడ్డారు. అయితే తాజాగా సన్ రైజర్స్ హైదరాబాద్‌లో ముసలం మొదలైనట్లు వార్తలు వస్తున్నాయి. డాషింగ్ ప్లేయర్ సన్ రైజర్స్ హైదరాబాద్ నుంచి బయటకు వెళ్లేందుకు సిద్ధమైనట్లు కూడా వార్తలు వస్తున్నాయి. కెప్టెన్సీ విషయంలో సదరు ప్లేయర్ అసంతృప్తితో ఉన్నట్లు దాంతో అతడు జట్టును వీడేందుకు సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో సన్ రైజర్స్ మొదట్లో ఆడిన మ్యాచ్‌లకు ప్యాట్ కమిన్స్ అందుబాటులో లేడు. దాంతో ఇషాన్ కిషన్‌ను కెప్టెన్‌గా.. అభిషేక్ శర్మను వైస్ కెప్టెన్‌గా మేనేజ్‌మెంట్ ఎంపిక చేసింది. కెప్టెన్‌గా ఇషాన్ కిషన్ ఆకట్టుకున్నాడు. అయితే తనకు కాకుండా ఇషాన్ కిషన్‌కు కెప్టెన్సీ ఇవ్వడంపై అభిషేక్ శర్మ గుర్రుగా ఉన్నట్లు సమాచారం. దాంతో అభిషేక్ శర్మ సన్ రైజర్స్ హైదరాబాద్‌ను వీడేందుకు సిద్ధమైనట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ విషయం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అయితే ఇవన్నీ అవాస్తవాలు అంటూ సన్ రైజర్స్ హైదరాబాద్ మేనేజ్‌మెంట్ క్లారిటీ ఇచ్చినట్లు కూడా వార్తలు వస్తున్నాయి. అభిషేక్ శర్మ కెప్టెన్సీ విషయంలో నిజంగా అసంతృప్తిగా ఉంటే మాత్రం అది అతడి కెరీర్‌ను నాశనం చేసే అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే ఇషాన్ కిషన్‌కు కెప్టెన్‌గా ఎంతో అనుభవం ఉంది. అభిషేక్ శర్మ అలా కాదు. ఇక ఆరెంజ్ ఆర్మీకి అభిషేక్ శర్మ అంటే ఎనలేని ప్రేమ. అతడు జట్టును వీడితే మాత్రం అది ఆరెంజ్ ఆర్మీ అభిమానులకు బ్యాడ్ న్యూస్ అనే చెప్పాలి.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



# ఆదర్శ కుటుంబం రిలీజ్ వాయిదా..

విక్టరీ వెంకటేష్, శ్రీనిధి శెట్టి, నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేష్, సత్య బ్రహ్మాజీ నటించిన చిత్రం ఆదర్శ కుటుంబం. ఈ సినిమాకు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించారు. హారిక హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఎస్ రాధాకృష్ణ నిర్మించారు. శ్రీమతి మమతా సమర్పించారు. ఈ సినిమా సాంకేతిక విభాగాల వివరాల్లోకి వెళితే.. మ్యూజిక్: ఎస్ తమన్, సినిమాటోగ్రఫి: రవి కే చంద్రన్, ఎడిటర్: నవీన్ నూలీ, ఆర్ట్ డైరెక్టర్: ఏఎస్ ప్రకాశ్, స్టంట్స్: కెవిన్ కుమార్ తమ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సినిమా అక్టోబర్ 9వ తేదీన రిలీజ్ కావాల్సి ఉంది. కానీ ఈ సినిమా విడుదలను వాయిదా వేస్తున్నట్టు నిర్మాత నాగవంశీ అధికారికంగా ప్రకటించారు. ఆదర్శ కుటుంబం సినిమా గురించిన సర్‌ప్రైజ్‌లు ఏమీ చెప్పడం లేదు. రాత్రి నుంచి మాపై సోషల్ మీడియాలో వేసుకొంటున్నారు. నాలుగు రోజుల క్రితమే తప్పుకుండా రిలీజ్ అవుతుందని చెప్పాం. కానీ ఆదివారం ఉదయం వరకు 4, లేదా 5 రోజులు ల్యాగ్‌లో ఉన్నాం. అప్పటికీ సినిమా తీసుకు రావొచ్చని అనుకొన్నాం. కానీ ఫ్రైడ్ మార్నింగ్ సినిమా రిలీజ్ అయితే మేము కూడా థియేటర్లోనే చూడాల్సిన పరిస్థితి ఉంది. నిన్న మార్నింగ్ వరకు ఓవర్సీస్ మార్కెట్‌కు కంటెంట్ ఇవ్వలేకపోయాం. అందుకే ఈ సినిమా రిలీజ్ వాయిదా వేయాలని అనుకొంటున్నాం అని నాగవంశీ తెలిపారు. ఈ సినిమాను సేఫ్ ప్రాజెక్టుగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాం. ఆ తర్వాత కూడా సినిమా నచ్చుతుందా? లేదా? అనేది వేరే విషయం. ఈ సినిమాలో ఏ ఒక్క సీన్ కూడా వేలెత్తి చూపకుండా, విమర్శలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అనుకొన్నాం. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు, ధాని వల్ల భయం వల్ల మేము సరైన ప్రాజెక్ట్ ఇవ్వలేకపోతున్నాం అని ఆయన అన్నారు. ఈ సినిమా విషయంలో ముందే జాగ్రత్త పడి ఉంటే.. అక్టోబర్ 9వ తేదీకి వేరే సినిమాలు వచ్చి ఉండేవేమో. అలా చేయలేకపోయినందుకు సారీ. వెంకటేష్ ఫ్యాన్స్ నుంచి పబ్లిసిటీ సరిపోలేదనే ఫిర్యాదు కూడా ఉంది. అలాగే తమన్ బీజీగా ఉండటంతో ట్రైలర్ కూడా రెడీ కాలేదు. నాలుగు రోజుల ముందు సినిమాను వాయిదా వేయడం సరికాదు.

# నాకు ఎవరూ ఏ గిఫ్ట్ ఇవ్వలేదు



ఐటీ సోదాల నేపథ్యంలో తన పేరును ప్రస్తావించడంపై హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ స్పందించారు. ఆ సోదాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. వాస్తవాలు తెలుసుకుని మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె అన్నారు. ఈ మేరకు ఇన్?స్టాగ్రామ్?లో సుదీర్ఘమైన స్టేట్?మెంట్ రిలీజ్ చేశారు. ఇటీవల జరిగిన ఐటీ సోదాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని రకుల్? ప్రీత్ సింగ్ తెలిపారు. 'నాది ఆర్మీ నేపథ్యం ఉన్న కుటుంబం. నేను ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చాను. బాధ్యతాయుత పౌరురాలిగా 20 ఏళ్ల వయసు నుంచే టాక్స్ కడుతున్నాను. వ్యక్తిగతంగా గానీ, ఏ ఇతర నిర్మాణ సంస్థ తరఫున గాని నేను ఎలాంటి అక్రమ విదేశీ లావాదేవీల్లో పాలుపంచుకోలేదు. దేశ విదేశాల్లో ఎవరి పేరు మీద నాకు బినామీ ఆస్తులు లేవు. నాకు ఎవరూ ఎలాంటి ఆస్తులను గిఫ్ట్?గా ఇవ్వలేదు. అలాంటి కాస్ట్?లీ గిఫ్ట్?లను ఎవరైనా ఇచ్చినా సరే తీసుకోకూడదన్నది నా నియమం' అని రకుల్ ప్రీత్?సింగ్ తనపై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. కాగా, గతనెల 29న ముంబయిలో ఆమె మామ, నిర్మాత వాసు భగ్నానీ, పనోరమా స్టూడియోస్‌కు సంబంధించిన పలు ప్రాంతాల్లో ఐటీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అయితే ఆ సోదాలను తనకు లింక్? చేస్తుండడంపై ఆమె తాజాగా స్పందించడం ప్రస్తుతం హాట్ టాపిక్?గా మారింది. తెలుగుతో పాటు పలు భాషల్లో వరుస సినిమాలు చేసిన రకుల్ ప్రీత్ సింగ్, నిర్మాత జాకీ భగ్నానీని 2024లో వివాహం చేసుకున్నారు. జాకీ భగ్నానీ ప్రముఖ నిర్మాత వాసు భగ్నానీ కుమారుడు. ఇక వాసు భగ్నానీ బాలీవుడ్‌లో ప్రముఖ నిర్మాతగా గుర్తింపు పొందారు. ఆయన కుటుంబానికి చెందిన పూజా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ ద్వారా ఎన్నో సినిమాలు నిర్మించారు. 'హీరో నంబర్ 1', 'బీవీ నంబర్ 1', 'బడే మియా ఛోటే మియా', 'రెహ్నా హై తేరే దిల్ మే' వంటి చిత్రాల నిర్మాణంలో ఆయన భాగస్వామిగా ఉన్నారు. పనోరమా స్టూడియోస్? సంస్థ హిందీ చిత్ర పరిశ్రమలో నిర్మాణం, పంపిణీ రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. అజయ్ దేవగణ్ నటించిన 'దృశ్యం' చిత్రాలతో పాటు 'రైడ్', 'మిషన్ రాణిగంజ్' వంటి సినిమాలతో ఆ సంస్థకు సంబంధం ఉంది. ఇటీవల అధికారులు సంస్థకు సంబంధించిన ఆర్థిక పత్రాలు, ప్రాజెక్టులకు వచ్చిన నిధులు, ఖర్చులు, విదేశీ లావాదేవీల వివరాలను పరిశీలించినట్లు సమాచారం. అయితే ఏయే లావాదేవీలపై అనుమానాలు ఉన్నాయనే విషయాన్ని మాత్రం అధికారులు ఇప్పటివరకు అధికారికంగా వెల్లడించలేదు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434